# NOTICE

**NOTICE IS HEREBY GIVEN THAT THE 32nd ANNUAL GENERAL MEETING OF THE MEMBERS OF INTEGRATED THERMOPLASTICS LIMITED WILL BE HELD ON WEDNESDAY, 30TH SEPTEMBER 2026 AT 12:00 P.M. AT SY.NO.375, MANOHARABAD (V), TOOPRAN (M) MEDAK DIST., ANDHRA PRADESH, TELANGANA, INDIA – 502334 TO TRANSACT THE FOLLOWING BUSINESSES:**

## Ordinary Business:

1. To receive, consider and adopt the Audited Financial Statements of the Company for the financial year ended 31st March, 2026, together with the Reports of the Board of Directors and the Auditors thereon.

2. To appoint a Director in place of Mrs. Aravinda Rani Sannapureddy (DIN: 01241976), who retires by rotation and, being eligible, offers herself for re-appointment.

**By the order of the Board of Directors**
**For Integrated Thermoplastics Limited**

**Sd/-**
**Angitapalli Sreenivasulu Reddy**
**Director**
**DIN: 02956004**

**DATE: 07.09.2026**
**PLACE: Hyderabad**

## నిమ్స్ ఆసుపత్రిలో నర్సారెడ్డిని పరామర్శించిన పీసీసీ చీఫ్ మహేష్

### ఆయనతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ పొలిటికల్ బ్యూరో:** నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట మాజీ డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఇతర ముఖ్య నాయకులు పరామర్శించారు. ఉదయం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో తూంకుంట నర్సారెడ్డి తీవ్రంగా గాయపడటంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న పీసీసీ చీఫ్, మంత్రులు మరియు నాయకులు.. ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అవసరమైన వైద్య చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. తూంకుంట నర్సారెడ్డి పార్టీగా అండగా ఉంటుందని, ఆయన త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.

## పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు

**హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో:** పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈక్రమంలో ఈనెల 16 సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించినట్లు పోలీసు నియామక మండలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 7,437 పోస్టుల భర్తీకి జులై 29న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. ఈ నోటిఫికేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్ సివిల్(3,697) ఏఆర్(1,052), పోలీస్ కానిస్టేబుల్ (ఎస్ఏఆర్ పీపీఎల్ మెన్) 24, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్(1,380), ఫైర్ ఫైటర్(751), జైలు వార్డర్(208) పోస్టులను ప్రకటించారు. కాగా నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 9న చివరి తేదీగా పేర్కొన్నారు. తాజాగా ఈ గడువును సెప్టెంబరు 16 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పోలీసు ఉద్యోగాలకు ఇప్పటివరకు 3,38,336 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా.. 2,88,530 మంది అభ్యర్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్టు టీఎస్ఎల్ఆర్బీ తెలిపింది. అభ్యర్థుల ఆధార్ వెరిఫికేషన్ కూడా 95 శాతానికి పైగా పూర్తయిందని పేర్కొంది. చివరి నిమిషంలో దరఖాస్తు చేస్తే సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, అభ్యర్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సూచించింది.

## ఇన్‌సర్వీస్ టీచర్ల టెట్‌కు 89 శాతం హాజరు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** రాష్ట్రవ్యాప్తంగా ఇన్-సర్వీస్ టీచర్స్-2026 తొలిరోజు 89 శాతం మంది హాజరయ్యారు. మొత్తం 21,038 మంది అభ్యర్థులకు గానూ 18,723 మంది పరీక్షకు హాజరైనట్లు ఎస్సీఈఆర్టీ ఈ డైరెక్టర్ రమేష్ తెలిపారు. ఉదయం జరిగిన పేపర్-1 పరీక్షకు 82.86 శాతం, మధ్యాహ్నం జరిగిన పేపర్-2 పరీక్షకు అత్యధికంగా 91.42 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 22 కేంద్రాల్లో, మధ్యాహ్నం 41 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 9న తదుపరి పరీక్ష కేవలం మధ్యాహ్నం సెషన్‌లోనే జరగనుంది. 8 జిల్లాల్లోని 14 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:50 గంటల తర్వాత పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## జపాన్ విద్యా విధానం అద్భుతం.. మన దగ్గరా అమలు చేద్దాం!

### విద్యాశాఖ ఉన్నతాధికారుల బృందం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** విద్యార్థిని కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో జపాన్ విద్యావ్యవస్థ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలంగాణ విద్యాశాఖ ఉన్నతాధికారుల బృందం కొనియాడింది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ నేతృత్వంలోని 40 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఇటీవల జపాన్‌లో పర్యటించి అక్కడి విద్యా సంస్కరణలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ పర్యటనలో భాగంగా జపాన్ అంతర్జాతీయ సహకార కేంద్రం అధికారులతో భేటీ అయిన బృందం.. అక్కడి పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులను అధ్యయనం చేసింది. ముఖ్యంగా విద్యార్థులు స్వయంగా తరగతి గదులను శుభ్రం చేసుకోవడం ద్వారా బాధ్యతను పెంచుకోవడం, ఉపాధ్యాయులు సమష్టిగా పాఠాలను రూపొందించే లెసన్ స్టడీ విధానం అధికారులను విశేషంగా ఆకట్టుకుంది.

## చీటింగ్ కేసులో విచారణకు నందన

- ఇబ్రహీంపట్నం ఠాణాకు హాజరైన యూట్యూబర్
- 16న మరోసారి విచారణకు రావాలని పోలీసుల నోటీసు



**ఇబ్రహీంపట్నం(ఏపీ),ఆంధ్రప్రభ:** లండన్‌లో ఉద్యోగాలు, స్పాన్సర్ షిప్‌లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు నమోదైన కేసులో నిందితురాలు, యూట్యూబర్ రమానందన మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఆమెకు సోమవారం పోలీసులు నోటీసులు జారీ చేయగా, న్యాయ వాదులతో కలిసి విచారణకు హాజరయ్యారు. సుమారు మూడు గంటల పాటు విచారించిన పోలీసులు డెస్టినీ కన్సల్టెన్సీ కార్యకలాపాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో ఎంతమంది నుంచి డబ్బులు వసూలు చేశారనే అంశాలపై ప్రశ్నించారు. అయితే ఈ వ్యవహారమంతా తన భర్త మధుకర్ చూసుకునేవాడని, తనకు పూర్తి వివరాలు తెలియవని రమానందన చెప్పినట్లు సమాచారం. విచారణలో పలు కీలక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రాకపోవడంతో ఆమె భర్త మధుకర్‌ను కూడా విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రమానందనను ఈ నెల 16న మరోసారి విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చినట్లు సీఐ ఎ. సుబ్రహ్మణ్యం తెలిపారు. విచారణ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులు, న్యాయవాదులు, పోలీసుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితిని సీఐ సర్దిచెప్పారు.

# ఇందిరమ్మ టవర్స్ ధరావతు వాపస్



- ఏ అకౌంట్ నుంచి చెల్లిస్తే తిరిగి దానికే చెల్లింపు
- ఆ నియోజకవర్గాల్లో దరఖాస్తునకు రేపే ఆఖరు తేదీ
- హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతం

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌లో ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు సమయంలో ధరావతు (ఇఎండి) గా పదివేల రూపాయలను స్వీకరించారు. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణతో పాటు ఇఎండి మొత్తాన్ని కూడా పూర్తిగా ఆన్ లైన్ లోనే తీసుకున్నారు. ఈ ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ పూర్తి అయినందున, లాటరీలో ఎంపిక కాని దరఖాస్తు దారులకు ఇఎండి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. దరఖాస్తు దారులు తాము ఏ అక్కౌంట్ నుంచి ఈ మొత్తాన్ని చెల్లించారో అదే అక్కౌంట్‌కు జమ చేస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఎటువంటి దరఖాస్తులను సమర్పించాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లోగా ఈ చెల్లింపుల ప్రక్రియ పూర్తి అవుతుందని వెల్లడించారు.అయితే కొంత మంది దరఖాస్తు దారులు, తాము ఆయా మీ సేవా కేంద్రాల్లో నగదు ద్వారా చెల్లించామని, లేదా ఇతరుల అక్కౌంట్ నుంచి చెల్లించామని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. ఇలా చెల్లించిన వారికి ఈ ధరావతు మొత్తం వారికే జమ అయ్యేలా చూడటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 10 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షం లో ఏ అకౌంట్ ద్వారా చెల్లింపు జరిగిందో, అదే అకౌంట్ కు తిరిగి జమ అవుతుందని తెలిపారు.

### కొనసాగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియ...కార్యాలయాల చుట్టూ తిరగవద్దు

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో లాటరీ ద్వారా ఎంపికైన వారి వివరాల పరిశీలన కొనసాగుతు న్నదనీ, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మరికొన్ని రోజుల సమయం పడుతుందని వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత అర్హులైన వారికి ఇండ్ల కేటాయింపు పత్రాలను (అలాట్మెంట్ లెటర్) అందచేస్తామన్నారు. ప్రతిపాదించిన 7340 ఇండ్లకు వెయిటింగ్ లిస్ట్ తో కలిపి సుమారు 10 వేల మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. వారు సమర్పించిన వివరాల్లోని వాస్తవికతను క్షేత్ర స్థాయిలో నిర్ధారించుకోడానికే వెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ తరువాత ఈ పథకం కింద లబ్ధిదారులు చెల్లించాల్సిన మొత్తాన్ని ఏ విధంగా, ఏ ఖాతాలో చెల్లించాలన్న దానిని అలాట్మెంట్ లెటర్‌లో పొందుపరుస్తామన్నారు. వెరి ఫికేషన్ ప్రక్రియకు లాటరీలో ఎంపికైన వారు సహకరించాలని వైస్ ఛైర్మన్ కోరారు.

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16 నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ ద్వారా ఇండ్లకేటాయింపు ప్రక్రియను కూడా పూర్తి చేయగా, మరో 4 నియోజకవర్గాల్లో ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. చాంద్రా యణగుట్ట, ఎల్.బి.నగర్, ముషీరాబాద్, గోషా మహల్ నియోజకవర్గాల పరిధిలో నిర్మించనున్న టవర్స్ లోని ఇండ్ల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులను ఈ నెల 10 వ తేదీ వరకు సమర్పించవచ్చనీ, ఈ నియోజకవర్గాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగాలడిగితే దిమాగీ నక్సల్స్ అంటారా?

- ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా
- 12 ఏళ్ల మోడీ పాలనలో యువతకు దక్కిందేమిటని ప్రశ్నిస్తున్న జెన్ జీని భయపెట్టలేరు
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ మహాసభలు ప్రారంభం
- భారీ యువజన ప్రదర్శన, బహిరంగ సభలో పాల్గొన్న ఏఐవైఎఫ్ శ్రేణులు




**యాదాద్రి భువనగిరి ప్రతినిధి, ఆంధ్రప్రభ:** దేశానికి భవిష్యత్తుగా చెప్పుకునే యువతకు ఉద్యోగాలు, నాణ్యమైన విద్య, సామాజిక భద్రత కల్పించడంలో 12సంవత్సరాలుగా విఫలమైన మోదీ ప్రభుత్వం ఇప్పుడు ప్రశ్నించే యువతనే దిమాగీ నక్సల్స్‌గా ముద్ర వేయడం ద్వారా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్ సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ 3వ రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలోని లక్ష్మీ నర్సింహా ఫంక్షన్ హాల్ నుండి బస్టాండ్ వరకు జెండాలు చేతబూని, విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై పోరాడుదామని, ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలు చేస్తూ భారీ ఎత్తున యువజన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బహిరంగ సభలో ముఖ్య అతిధులు ఆశీనులైనారు, బహిరంగ సభలో ఏఐవైఎఫ్ యాదాద్రి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ స్వాగతం పలకగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ బహిరంగ సభకు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్ సిన్హా మాట్లాడుతూ... 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉద్యోగాలు, అభివృద్ధి, అచ్చే దిన్ పేరుతో యువతలో ఆశలు రేకెత్తించిన కేంద్ర ప్రభుత్వం, 12ఏళ్ల తర్వాత కూడా కోట్లాది యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకులు, నియామకాల్లో జాప్యం, ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ వంటి సమస్యలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయన్నారు. ఉద్యోగం కావాలని అడిగే యువకుడు దిమాగీ నక్సల్ కాదు, పేపర్ లీక్ ఎందుకు? అని ప్రశ్నించే విద్యార్థి దేశద్రోహి కాదు, నా భవిష్యత్తు ఏమిటి? అని నిలదీసే జెన్-జీని అణచివేయలేరన్నారు. యువత ప్రశ్నిస్తే దేశం బలహీనపడదని, ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. అదేవిధంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... నిరుద్యోగం వ్యక్తిగత సమస్య కాదని, అది ప్రభుత్వ విధానాల ఫలితంగా ఏర్పడిన సామాజిక సమస్య అని గుర్తించి యువత సంఘటితం కావాలని ఏఐవైఎఫ్ పిలుపునిస్తుందన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగ హక్కు కమిటీలు ఏర్పాటు చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని, ప్రతి శాఖకు ఖాళీల భర్తీకి కాలపరిమితితో కూడిన ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో సర్టిఫికెట్లు కాదు, స్కిల్‌కు తగిన ఉద్యోగాలు కావాలన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ.. 56 అంగుళాల ఛాతీతో 12 సంవత్సరాలుగా విశ్వగురువు అని విర్రవీగిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారిగా విద్యార్థులు, యువత పోరాటానికి దిగివచ్చారని ఇది 60కోట్ల యువత ఆక్రందన పోరాటం ఉద్యమ విజయమన్నారు. ఈ బహిరంగ సభలో ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుఖ్జిందర్ మహేశ్వరి, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నానబాల రామకృష్ణ లింగం రవి, తీర్వారీ వెంకటేశ్వర్లు, కునుకుంట్ల శంకర్, టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, యుగంధర్, చేపూరి కొండల్, సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బొలగానీ సత్యనారాయణ, చెడె చంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోద శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, ఉప్పల ముత్యాలు, కుసుమని హరిచంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి నహీం, ఆఫీస్ బేరర్స్ బద్దుల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, బెల్లి శ్రీకాంత్, సుద్దాల సాయికుమార్, సునీల్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, బంగారు, గోపగాని రాజు, ప్రణయ్, కంబాల వెంకటేష్ఈ, యువజన ప్రదర్శన, బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలాల నుండి వేలాది మంది యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండ్లతోటల సాగు విస్తరణకు సమగ్ర కార్యాచరణ

- రైతుల ఆదాయం పెంపే లక్ష్యం..
- అనుకూల ప్రాంతాల గుర్తింపునకు సీఎస్ ఆదేశం



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** రైతులకు అధిక ఆదాయం అందించే కూర గాయలు, పండ్ల తోటలు, తృణధాన్యాలు, ప్రత్యామ్నాయ పంట ల సాగును రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. పంటల సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి, సాగు విస్తీర్ణం పెంపుతో పాటు రైతుల కు సాంకేతిక, ఆర్థిక, మార్కెటింగ్ సహకారం అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో కూరగాయలు, పండ్లతోటలు, ప్రత్యామ్నా య పంటల సాగు ప్రోత్సాహంపై సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రైతుల ఆదాయాన్ని పెంచే పంటల వైపు సాగును మళ్లించేందుకు అవసరమైన ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించు కోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కూరగాయలు, పండ్లతోటలు, ప్రత్యామ్నాయ పంటల్లో డ్రిప్ ఇరిగేషన్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించే సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు అవసర మైన సాంకేతిక సహకారం, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు నాబార్డ్‌తో పాటు సంబం ధిత సంస్థలు, ఏజెన్సీల సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలని అధికారులకు సూచించారు. సాగు విస్తరణతో పాటు పంటలకు మార్కెట్ లభించేలా ముం దస్తు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. వ్యవ సాయ, ఉద్యానవన శాఖలు,వ్యవ సాయ, వెటర్నరీ విశ్వ విద్యాల య ాల ు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సాంకేతిక మార్గదర్శ కత్వం అందిం చాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమా వేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ వర్సిటీ వీసీ ప్రొ. అల్తాస్ జానయ్య, వెటర్నరీ వర్సిటీ వీసీ ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్, ఉద్యాన వర్సిటీ వీసీ డా. దండా రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 17 మంది డీఎస్పీల బదిలీ

**హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో 17 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సిఫారసుల మేరకు ఈ బదిలీలు, పోస్టింగ్స్ తక్షణం అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈక్రమంలో డీఎస్పీగా వెయిటింగ్‌లో ఉన్న కె.బాలకృష్ణారెడ్డిని మల్కాజిగిరి సైబర్ క్రైమ్స్ ఏసీపీగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏసీపీ ఎస్.జి. శివశంకర్‌ను బదిలీ చేసి డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.అలాగే ఎస్.కె.అబ్దుల్ రహమాన్‌ను జయశంకర్ భూపాలపల్లి డీసీఆర్బీ ఫంక్షనల్ వర్టికల్స్ డీఎస్పీగా, ఏ.రవి కుమార్‌ను జగిత్యాల డీసీఆర్బీ ఫంక్షనల్ వర్టికల్స్ డీఎస్పీగా నియమించారు. బి. నందిరామ్ నాయక్‌ను హైదరాబాద్‌లోని డీజీపీ కంట్రోల్ రూమ్ డీఎస్పీగా, బి.సోమ్‌నారాయణ్ సింగ్‌ను టీజీపీఏలో డీఎస్పీగా, జె.వెంకటేశ్వర్‌రావును మెదక్ డీసీఆర్బీ ఫంక్షనల్ వర్టికల్స్ డీఎస్పీగా నియమించారు. అదేవిధంగా బి.కిషన్ కుమార్‌కు హైదరాబాద్ సెక్రెటేరియట్ సెక్యూరిటీ ఏసీపీగా, ఎల్. రమేశ్ కుమార్‌కు హైదరాబాద్ సీటీసీ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. బదిలీ అయిన అధికారులను సంబంధిత యూనిట్ అధికారులు వెంటనే రిలీవ్ చేసి, కొత్త పోస్టింగ్‌లలో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ కార్యాలయం ఆదేశించింది.

## రేపటి ఉద్యోగ మహాధర్నాకు మేం దూరం

### తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలోని 5 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ఎజెండాలో చేర్చకుండా ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల జేఏసీ జేఏసీ ఈ నెల 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్-మహా ధర్నాకు దూరంగా ఉండాలని తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. తమ సమస్యలను ప్రస్తావించని కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎందుకు పాల్గొనాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ పులి లక్ష్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ కార్పొరేషన్లు, సంస్థలు, సొసైటీలు తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో 5 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి సేవలందిస్తున్నారని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తక్కువ వేతనాలు, ఏజెన్సీల పెత్తనం, ఉద్యోగ భద్రత లేకపోవడం, జీతాల చెల్లింపుల్లో జాప్యం, సామాజిక భద్రతా ప్రయోజనాల కొరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నెల 10న తెలంగాణ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్ల జేఏసీ తలపెట్టిన మహాధర్నాలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అంశాలకు సంబంధించిన సమస్యలు ప్రస్తావించకపోవడం బాధాకరం అన్నారు.

## ఏసీబీ వలలో సబ్‌రిజిస్ట్రార్

**నారాయణపేట, ఆంధ్రప్రభ:** ఇంటి రిజిస్ట్రే షన్ కోసం లంచం డిమాం డ్‌చేసిన నారాయణపేట జిల్లా సబ్ రిజిస్ట్రార్ లగిశెట్టి వెంకటస్వామి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాం డెడ్‌గాపట్టుబడ్డారు. మంగళవారం నారాయ ణపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రూ.30 వేల లంచం తీసుకుంటుండగా మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలోని అధికారులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.

**MANAPPURAM ASSET FINANCE LTD.**

Regd. Office: Door No. III/105, Opp: Nattika Firka Co -Op Rural Bank, Valapad (P O)-680567 Thrissur Dt Kerala CIN : U65921KL1987PLC004810

**బంగారం వేలం నోటీసు**

రుణగ్రహీతలు, నిర్దిష్టంగా మరియు సాధారణంగా, ఈ క్రింది ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం క్రింది శాఖలలో దిగువ పేర్కొన్న తేదీలలో నిర్వహించబడుతుందని దీని ద్వారా తెలియజేయబడింది. రిజిస్టర్డ్ లేఖల ద్వారా తెలియజేయబడినప్పటికీ వారి రుణ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైన డిఫాల్ట్ కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం నిర్వహిస్తారు. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో మరియు కంపెనీ వెబ్సైట్లో (www.maafin.in) ప్రదర్శించబడుతుంది. కంపెనీ వెబ్సైట్ మరియు వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత వేలం వేయని వస్తువులు తదుపరి పని దినాలలో వేలం వేయబడతాయి.

కింది శాఖలలో ఉదయం 10.00 గంటల నుండి 15.10.2026 న వేలం వేయబడే ప్రతిజ్ఞల జాబితా.

**అమీర్‌పేట్:** 0435480700001579, 1581, 1583, 1589, 1590, 1592, 1595, 1604, 1605, 1607, 1608, 1612, 1613, 1615, 1619, 1620, 1621, 1622, 1624, 1625, 1626, 1628, 1632, 1634, 1635, **కొండాపూర్:**0435260700004054, 4087, 4088, 4106, 4197, 4216, 4231, 4264, 4279, 4292, 4356, 4364, 10237, 10245, 10249, 10253, 10255, 10261, 10262, 10269, 10270, 10274, 10282, 10289, 10295, 10298, 10299, 10303, 10304, 10306, 10307, 10309, 10310, 10311, 10312, 10314, 10315, 10317, 10320, 10325, 10328, 10329, 10330, 10336, 10337, 10340, 10346, 10347, 10354, 10356, 10361, 10365, 10366, 10367, 10369, 10377, 10379, 10380, 10381, 10382, 10383, 10387, 10388, 10389, 10390, 10391, 10392, 10393, 10395, 10399, 10401, 10404, 10406, 10408, 10410, 10412, 10418, 10425, 10430, 10431, 10432, 10434, 10437, 10439, 10450, 10461, 10465, 10467, 10469, 10470, 10475, 10476, 10478, 10479, 10487, 10489, 10490, 10491, 10501, 10502, 10503, 10505, 10508, 10512, 10518, 10526, 10535, 10536, 10539, 10548, 10550, 10553, 10558, 10560, **కూకట్‌పల్లి :** 0434850700004918, 4996, 5003, 8365, 8369, 8371, 8377, 8378, 8386, 8387, 8388, 8390, 8395, 8396, 8401, 8412, 8413, 8415, 8416, 8419, 8421, 8423, 8424, 8425, 8426, 8427, 8434, 8436, 8438, 8442, 8444, 8445, 8446, 8447, 8448, 8456, 8458, 8462, 8468, 8470, 8480, 8481, 8483, 8486, 8488, 8495, 8502, 8509, 8512, **కూకట్‌పల్లి మెట్రో స్టేషన్:**0435270700003527, 3537, 3619, 3666, 3667, 3699, 3729, 7744, 7751, 7752, 7769, 7770, 7772, 7773, 7779, 7783, 7788, 7790, 7792, 7796, 7802, 7804, 7810, 7824, 7829, 7830, 7839, 7849, 7850, 7852, 7853, 7856, 7860, 7862, 7868, 7872, 7873, 7875, 7879, 7881, 7882, 7888, 7890, 7892, 7895, 7896, 7897, 7906, 7907, 7915, 7918, 7919, 7921, 7936, 7939, 7943, 7945, 7953, 7954, 7957, 7958, 7959, 7960, 7962, 7965, **మాదాపూర్ :** 0435370700003246, 3247, 3281, 3291, 3326, 3349, 3367, 3424, 3433, 3442, 9173, 9176, 9177, 9180, 9183, 9194, 9198, 9201, 9202, 9218, 9227, 9229, 9235, 9238, 9250, 9254, 9255, 9256, 9257, 9258, 9259, 9263, 9269, 9270, 9275, 9276, 9283, 9286, 9289, 9292, 9294, 9297, 9301, 9302, 9303, 9313, 9317, 9322, 9325, 9326, 9327, 9330, 9331, 9334, 9335, 9336, 9340, 9342, 9345, 9346, 9354, 9355, 9358, 9359, 9363, 9364, 9367, 9368, 9373, 9374, 9391, 9394, 9395, 9401, 9402, 9404, 9408, 9415, 9416, 9423, 9424, 9429, 9432, 9433, 9434, 9436, 9437, 9440, 9442, 9453, 9456, 9457, 9459, 9463, 9468, 9470, 9476, 9477, 9479, 9481, 9483, 9485, 9488, 9492, 9497, 9500, 9505, 9507, 9509, 9512, 9514, 9517, 9518, 9519, 9522, 9527, 9528, 9530, 9533, 9536, 9537, 9542, 9547, 9548, 9549, **మణికొండ:**0434770700005068, 5103, 5132, 5138, 5219, 5233, 5241, 8583, 8598, 8601, 8603, 8604, 8605, 8610, 8612, 8613, 8632, 8635, 8645, 8652, 8654, 8660, 8665, 8668, 8673, 8675, 8676, 8680, 8689, 8694, 8695, 8699, 8709, 8711, 8713, 8722, 8724, 8737, 8740, 8746, 8749, 8755, 8769, 8770, 8771, 8778, 8781, 8783, **మియాపూర్:**0435350700001483, 1505, 4202, 4204, 4218, 4223, 4236, 4275, 4279, 4288, 4301, 4303, 4304, 4305, 4306, 4308, 4310, 4314, 4321, 4333, 4345, **సనత్ నగర్ :** 0435490700000300, 1460, 1463, 1467, 1476, 1477, 1483, 1492, 1506, 1519, 1520, 1526, 1527, 1532, 1533, 1537, 1540, 1549, 1550, **సంగారెడ్డి:**0434780700006591, 6657, 6659, 6660, 6661, 6693, 6700, 6703, 10095, 10096, 10100, 10101, 10103, 10109, 10119, 10124, 10126, 10135, 10138, 10140, 10141, 10142, 10153, 10157, 10159, 10161, 10163, 10165, 10180, 10183, 10184, 10187, 10189, 10191, 10192, 10193, 10194, 10198, 10201, 10203, 10205, 10209, 10211, 10213, 10214, 10216, 10219, 10227, 10229, 10233, 10234, **షేక్‌పేట్:**0434790700005102, 5195, 5205, 8052, 8063, 8072, 8078, 8080, 8083, 8084, 8094, 8095, 8098, 8100, 8106, 8113, 8117, 8120, 8134, 8136, 8137, 8139,8144, 8150, 8151, 8152, 8162, 8178, 8195, 8201, 8204, 8224, 8229, **షాపూర్ :** 0435360700001223, 1251, 3546, 3557, 3562, 3563, 3565, 3566, 3575, 3598, 3599, 3610, 3611, 3615, 3616, 3626, 3627, 3631, 3632, 3633, 3635, 3639, 3640, 3643, 3644, 3645, 3655, 3656, 3657, 3668, 3677, 3678, 3680, 3681, 3683, 3684, 3685, 3687, 3691, 3693, 3696, 3697, 3702, **సోమాజిగూడ :** 0435500700000267, 1291, 1292, 1315, 1319, 1320, 1321, 1349, 1355, 1359, 1366, 1368, 1369, 1372, 1373, 1374, 1375, 1381

పై వేలంలో పాల్గొనాలనుకునే వ్యక్తులు కింది వాటికి కట్టుబడి ఉండాలి:- ఆసక్తిగల బిడ్డర్లు రూ. 10,000/- EMD (విజయవంతం కాని బిడ్డర్లకు తిరిగి చెల్లించబడుతుంది) వేలం జరిగిన అదే రోజున నగదు రూపంలో. బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ID కార్డ్/PAN కార్డ్ని కలిగి ఉండాలి. మరిన్ని వివరాల కోసం దయచేసి 18005729787ను సంప్రదించండి.

అధీకృత అధికారి
మణప్పురం అసెట్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం

Integrated Thermoplastics Limited

**INGEGRATED THERMOPLASTICS LTD**

CIN: L25209TG1994PLC016939

Sy. No. 375, Manoharabad (V), Toopran (M), Medak Dist. Telangana-502334

**32వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన**

**బుధవారం, 30 సెప్టెంబర్ 2026న మ॥12.00గం॥లకు సర్వే నెం.375 మనోహరాబాద్(గ్రా), తూప్రాన్ (మం), మెదక్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఇండియా-502 334 వద్ద జరుగును**

ప్రియమైన సభ్యులకు,

ఎంసిఏ సర్క్యులర్ల తేది : ఏప్రిల్ 08, 2020, ఏప్రిల్ 13, 2020 మరియు మే 05, 2020 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు & డిస్క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015" (సవరించిన విధముగా) యొక్క రెగ్యులేషన్ 44 మరియు కంపెనీల (మేనేజిమెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్, 2014 (సవరించిన విధముగా) యొక్క రూల్ 20తో చదవబడే కంపెనీల చట్టం, 2013 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 110 మరియు సెక్షన్ 108 ని అనుసరించి, కంపెనీ వారు 32వ వార్షిక సర్వసభ్య సమావేశం వద్ద నిర్వహించు వ్యాపారానికి సంబంధించి తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నది. ఇందునిమిత్తం, కంపెనీ వారు అధీకృత ఇ-ఓటింగ్ ఏజెన్సీగా, ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా ఓటు వేయుటకు సౌలభ్యం కొరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్)తో ఒప్పందం కుదుర్చుకున్నారు. 32వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క తేదీన రిమోట్ ఇ-ఓటింగ్‌తో పాటు తీ-ఓటింగ్ ఉపయోగిస్తూ సభ్యునిచే ఓట్లు వేయు సౌకర్యం సిడిఎస్ఎల్ ద్వారా ఏర్పాటు చేయబడును.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) సర్క్యులర్ నెం.17/2020, తేది : ఏప్రిల్ 13, 2020ని అనుసరించి, 32వ వార్షిక సర్వసభ్య సమావేశానికి పిలుస్తూ నోటీసును కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.integratedthermo.com పై అప్‌లోడ్ చేయబడినది. నోటీసును స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com వద్ద బిఎస్ఇ లిమిటెడ్ నుండి కూడా పొందవచ్చును. 32వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ (32వ వార్షిక సర్వసభ్య సమావేశం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం మరియు ఇ-ఓటింగ్ సిస్టం ఏర్పాటు చేయుటకు ఏజెన్సీ) అనగా www.evotingindia.com పై కూడా పొందుపర్చబడినది.

భౌతిక రూపంలో వాటాలు కలిగిన వాటాదారులు వెంటనే కంపెనీ యొక్క ఆర్ & టి ఏజెంట్‌కు వారి చిరునామా మరియు బ్యాంక్ వివరాల మార్పును తెలియజేయగలరని కోరబడుతున్నారు. ఒకవేళ డిమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలు కలిగి ఉంటే, చిరునామా మరియు బ్యాంక్ వివరాల మార్పుకు సంబంధించిన సమాచారాన్ని వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు ఇవ్వవలెను.

ఒకవేళ మీరు కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్ (లు)తో మీ ఇ-మెయిల్ చిరునామా నమోదు చేసుకోనట్లు అయితే, మీరు మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి) వారిని దయచేసి సంప్రదించగలరు మరియు మీ డిపి ద్వారా సలహా ఇవ్వబడిన ప్రక్రియ ప్రకారం మీ ఇ-మెయిల్ చిరునామా నమోదు చేసుకోగలరు.

కటాఫ్ తేదీ అనగా బుధవారం, సెప్టెంబర్ 23, 2026 నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించబడే లబ్ధిదారు యజమానుల రిజిస్టర్‌లో లేదా సభ్యుల రిజిస్టర్‌లో వారి పేర్లు నమోదైన వాటాదారులు, రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం పొందుటకు అలాగే ఎజిఎం యొక్క తేదీన ఇ-ఓటింగ్ సిస్టం పొందుటకు అర్హత కలిగి ఉంటారు.

రిమోట్ ఇ-ఓటింగ్ శనివారం, సెప్టెంబర్ 26, 2026న ఉ॥9.00గం॥లకు ప్రారంభమై మంగళవారం, సెప్టెంబర్ 29, 2026న సా॥5.00గం॥లకు ముగుస్తుంది. ఇట్టి కాలవ్యవధిలో, కటాఫ్ తేది అనగా బుధవారం, సెప్టెంబర్ 23, 2026నాటికి భౌతిక రూపంలో లేదా డిమ్యాట్ రూపంలో వాటాలు కలిగిన కంపెనీ వాటాదారులు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా వారి ఓటు వేయవచ్చు. పైన పేర్కొనబడిన తేది మరియు సమయం తరువాత ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా వారి ఓట్లు వేయుటకు వాటాదారులకు అర్హత ఉండదు మరియు దీని తరువాత సిడిఎస్ఎల్ ద్వారా ఓటు వేయుటకు రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ అనుమతించబడదు.

వాటాదారుల యొక్క ఓటింగ్ హక్కులు కటాఫ్ తేది అనగా బుధవారం, సెప్టెంబర్ 23, 2026నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలో వారి వాటాకు దామాషాలో ఉంటుంది.

PLACE: HYDERABAD
DATE: 08.09.2026

For INTEGRATED THERMOPLASTICS LIMITED
Sd/-
VYDANA VENKATA RAO
CHIEF FINANCIAL OFFICER

